# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శనివారం 30 08 2025

సంపుటి 1 సంచిక 121

పేజీలు : 02

UDYAM / TS-09-0148996





మీ బొజ్జ గణపయ్యకు మీరు చేసే పూజలను అందరూ చూడాలని మీరు కోరుకుంటున్నారా..? అయితే దశ పత్రిక అందుకు సరైన ప్లాట్ ఫారంగా నిలుస్తుంది. మీరు చేస్తున్న గణపతి పూజలతో పాటు ప్రత్యేకంగా అలంకరించిన గణపతుల ఫోటోలను మీ ప్రాంతం వివరాలను మాకు వాట్సప్ చేయగలరు.

7337546647



# దారి మళ్లుతున్న సీఎం సహాయ నిధి

**అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా.. ముఠాలో ఉన్న వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ..**

**44 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా.. అందులో 38 చెక్కులను విత్ డ్రా చేసిన ముఠా**

**చెక్కుల కుంభకోణంలో ఆరుగురు సభ్యులున్న ముఠా అరెస్ట్ .**

**దశ, నల్గొండ:** ఆపదలో ఉన్నప్పుడు.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ పేరుతో ఆర్థిక సహాయం చేస్తూ ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాలవల్ల ఆసుపత్రుల పాలైనవారు.. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రభుత్వ సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దరఖాస్తులను పరిశీలించి.. వైద్య ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా అంచనావేసి..ప్రభుత్వం తన తరపున ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటుంది. అయితే ఎంతో గొప్ప లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో కొందరు పందికొక్కులు ప్రవేశించారు. ఫలితంగా ఈ పథకం లక్ష్యాన్ని పక్కదారి పట్టించారు. ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులను సొంతానికి వాడుకొని.. లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టారు.సూర్యాపేట జిల్లా కోదాడలో సీఎం అఫ్ చెక్కుల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణాన్ని సిసిఎస్ పోలీసులు చేదించారు. చెక్కుల కుంభకోణంలో ఆరుగురు సభ్యులున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి కోదాడ పట్టణ పరిధిలో పలువురికి 44 చెక్కులు మంజూరు కాగా.. అందులో 38 చెక్కులను ఈ ముఠా విత్ డ్రా చేసింది.మరో ఆరు చెక్కులను డ్రా చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఏకంగా తొమ్మిది లక్షల నగదు.. 6 స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.కోదాడ పట్టణంలో పలువురు రాజకీయ నాయకులు ఈ చెక్కులను కాజేయడానికి ఒక ముఠాగా ఏర్పడ్డారు. సీఎంఆర్ పథకానికి అప్లై చేసుకున్న లబ్ధిదారుల వివరాలను తమకు అనుకూలంగా వీరు మార్చేసేవారు. ఆ తర్వాత ఆ డబ్బులను వేరే ఖాతాలోకి మళ్లించేవారు. కొంతకాలంగా ఈ ముఠా ఈ దంతాను దర్జాగా కొనసాగిస్తుంది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజా ప్రతినిధి కార్యాలయానికి రావడమే ఆలస్యం.. ఆ చెక్కులను పంపిణీ చేస్తామని మీరు తీసుకుంటారు. ఆ తర్వాత ఆ చెక్కులను దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని కాదని.. అతడి ఇంటి పేరుకు దగ్గరగా ఉండే వ్యక్తుల ఖాతాకు నగదు బదిలీ చేస్తారు. బ్యాంకు ఖాతా నెంబర్ పూర్తిగా మార్చేసి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా.. తమ ముఠాలో ఉన్న వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ చేస్తున్నారు. ఆ తర్వాత ఆ డబ్బులు విత్ డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు. ఇటీవల ఓ లబ్ధిదారుడికి చెక్కు మంజూరైన.. అతడికి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అతడు పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా.. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.





ముఖ్యమంత్రి సహాయ నిధికి భద్రకాళి ప్రొడక్షన్స్ సంస్థ 10 లక్షల రూపాయల విరాళాన్ని శుక్రవారం అందించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున దర్శకుడు సందీప్ రెడ్డి వంగా , నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి ఆ మేరకు చెక్కును అందజేశారు.

## స్థానిక ఎన్నికలపై కేటీఆర్ టెలికాన్ఫరెన్స్



**దశ, హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు.

## అక్రమ సంబంధానికి అడ్డు ఉన్నాడని భర్త హత్య

**దశ, ఎల్బీనగర్:** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను ప్రియుడి సాయంతో భార్య హత్య చేయించిన ఘటన శుక్రవారం సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... సరూర్ నగర్ లోని కోదండరాంనగర్ లో భార్యాభర్తలు చిట్టి (33), భర్త శేఖర్ (40) నివాసం ఉంటున్నారు. వీరికి 16 ఏండ్ల క్రితం వివాహమైంది. ఉపాధి కోసం కొన్నేళ్లుగా కోదండరాంనగర్ లో నివాసం ఉంటున్నారు. భర్త శేఖర్ డ్రైవర్ పని చేస్తున్నాడు. భర్త డ్రైవింగ్ పై బయట ప్రదేశాలకు వెళ్ళినప్పుడు చిట్టికి హరీశ్ అనే యువకుడితో పరిచయం పెరిగి అక్రమ సంబంధానికి దారితీసింది. వీరి అక్రమ సంబంధం తెలుసుకున్న భర్త శేఖర్ భార్యను పలుమార్లు నిలదీసి, హరీశ్ ను మరిచిపోవాలని హెచ్చరించాడు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను అడ్డు తొలిగించుకోవాలని భార్య చిట్టి ప్రియుడి హరీశ్ తో కలిసి పథకం వేసింది. ఈ క్రమంలో గురువారం 28వ తేదీన అర్థరాత్రి సమయంలో భర్తను చంపడానికి ప్రియుడి హరీశ్ ను చిట్టి ఇంటికి పిలిపించింది. భర్త పడుకున్న తర్వాత ప్రియుడు హరీశ్ గొంతు నులుమగా, చిట్టి డంబెల్ తో భర్త తలపై కొట్టి హత్య చేసింది. సమాచారం తెలుసుకున్న సరూర్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదిరెడ్డి వివరించారు.

## నేటి నుంచి అసెంబ్లీ.. అధికారులతో స్పీకర్ సమీక్ష



**దశ, హైదరాబాద్:** శనివారం నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్) రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్) శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ , లా & ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సిపి (లా & ఆర్డర్) విక్రమ్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కుంట్లూర్ లో గల సన్‌రైజ్ ఆసుపత్రిలో శుక్రవారం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చన నిర్వహించారు.

...:: దశ పెద్ద అంబర్‌పేట:::...

## మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యపై ఆరోపణలు నిరాధారం: మాజీ కౌన్సిలర్లు

**దశ, హుజురాబాద్:** హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యపై ఆరోపణలు నిరాధారమైనవని మాజీ కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్, పైల్ల వెంకట్ రెడ్డి, యాదగిరి నాయక్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మరియు ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం ఖండించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ, కమిషనర్ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారని, ప్రతిరోజు ఉదయం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారని ప్రశంసించారు. డివైడర్ల అందంగా తీర్చిదిద్దడం, స్వచ్ఛ హుజురాబాద్ లో భాగంగా ఎగ్జిబిషన్లు, చిన్నారులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం ఆయన ఘనతగా చెప్పారు. మురికి కాలువలను శుభ్రం చేసి దోమల సమస్యను తగ్గించారని, వంద శాతం పన్నులు వసూలు చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నారని తెలిపారు.కమిషనర్ కార్యాలయంలో పెళ్లిరోజు వేడుకలు జరిగాయని వచ్చిన కథనాలను వారు ఖండించారు. కమిషనర్ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ప్రచారాలు మానుకోవాలని కోరారు.

## గణపతి మాల విద్యార్థులను బయట నిలబెట్టిన యాజమాన్యం

**దశ, యాదాద్రి:** గణపతి మాల వేసుకున్నారని విద్యార్థులను భువనగిరిలో ఓ స్కూలు యాజమాన్యం బయట నిలబెట్టింది. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘటన జరిగింది. మాల వేసుకున్న విద్యార్థులను బయటకు పంపడం పై తల్లిదండ్రులు హిందూ సంఘాలు ఆందోళన వ్యక్తం చేసారు.

## జూబ్లీహిల్స్ పై మానిటరింగ్ కమిటీ

**దశ, హైదరాబాద్:** రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు నేడు ఐదుగురు సభ్యులతో కూడిన మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ రఘునందన్ రావు, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రారెడ్డి, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జకార్యదర్శి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు తదితరులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

## ఈ నెల 30 నుంచి యువ తెలంగాణ కబడ్డి ఛాంపియన్ షిప్


**దశ, హైదరాబాద్;** తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో... ప్రతిష్టాత్మక యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్షిప్ కు హైదరాబాద్ వేదిక కానుంది. ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 3 వరకు హైదరాబాద్లోని ఎల్బి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తుంది. ఈ గ్రాండ్ టోర్నమెంట్లో తెలంగాణ నుండి ఎనిమిది ప్రతిభావంతులైన జట్లు పాల్గొంటున్నాయని... భారత దేశ కబడ్డీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ , తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కసాని విరేష్మ దీరాజ్ తెలిపారు. సాంప్రదాయ కబడ్డీ క్రీడల ద్వారా రాష్ట్ర యువత యొక్క ఆత్మ, బలం, శక్తిని ప్రదర్శిస్తాయని వెల్లడించారు. ఛాంపియన్షిప్ ప్రారంభ వేడుకకు... ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర క్రిడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి తో పాటు... అనేక మంది విశిష్ట అతిథులు, క్రీడా అధికారులు, ప్రముఖులు హాజరు అవుతారని పేర్కొన్నారు. తెలంగాణ అన్ని జిల్లాల నుంచి మొత్తం 560 మంది ఆటగాళ్ళు హాజరు కాగా... అందులో 239 మంది ఆటగాళ్ళు షార్టిస్ట్ ఎంపిక చేయబడ్డారని తెలిపారు.





## గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం: మధుయాష్కీ

**దశ, హయత్ నగర్ :** ;గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో క్రీడలు, క్రీడాకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని పేర్కొన్నారు. ఎవరెస్ట్ ఎక్కిన యువకుడు తుకారాంకు గత ప్రభుత్వం ప్రోత్సాహంకం ఇవ్వకుండా అవమానం చేసిందని, అతను ఆత్మహత్యాయత్నాన్ని కూడా ప్రయత్నించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టి. ఐజయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ ఆఫ్ తెలంగాణ సెక్రెటరీ రంగారావు, మేరా యువ భారత్ జిల్లా అకౌంట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ సన్రైజ్ హైస్కూల్లో విద్యార్థులు పలు నాటికలు , నృత్యాలు , తెలుగు కవుల స్వీయ చరిత్రను వారి వేసేదారణలో అలరించారు. అనంతరం తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గిరిధర్. ఉపాధ్యాయులు, డాన్స్ మాస్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.
**(దశ, పెద్ద అంబర్ పేట )**





## వ్యవసాయ మార్కెట్ లో గణనాథునికి ఘనంగా కుంకుమార్చన

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ లో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు 13వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గణేశుడిసన్నిధిలో ఘనంగా మహిళలచే కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముప్పారపు నాగేశ్వరరావు, ఉప్పల సత్యనారాయణ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీశైలం, నాగరాజు, మాధవరెడ్డి, శ్రీనివాస్, శరత్, శివ, సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రవణ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి : పైళ్ల శ్రీనివాస్‌రెడడ్డి

**దశ, పెద్ద అంబర్పేట:** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో గల చల్లూరు దయాకర్ రెడ్డి కాలనీని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని కాలనీ అధ్యక్షుడు పైళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాలనీలో మాజీ చైర్మన్ జయశ్రీ రాజు , మాజీ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన గణపతి మండపం వద్ద గణపతి పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రామకృష్ణ , అప్పారావు, రవీందర్ రెడ్డి, చీపురు శ్రీనివాస్, లింగారెడ్డి, మాధవరెడ్డి , మద్ది శశిధర్ రెడ్డి, కందుల కృష్ణమూర్తి కాలనీ మహిళలు పాల్గొన్నారు.



మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్డు వినాయకుని పూజలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. కోల లింగయ్య గౌడ్. కోలకృష్ణ. తాటికొండ సుజిత్ రెడ్డి. కన్మంతా రెడ్డి వెంకట్ రెడ్డి. ఊరుగొండ శరత్. కోల మణికంఠ. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు
-(దశ, మోతె )

## ఫీజు బకాయిల కోసం వినాయకుడికి వినతిపత్రం



**దశ, హుజురాబాద్:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుజురాబాద్ శాఖ నాయకులు వినాయకుడికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించాలని వారు వినాయకుడిని వేడుకున్నారు.
ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ, విద్యారంగానికి ప్రభుత్వం రూ. 8300 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేటు కళాశాలలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టళ్లు, గురుకులాల్లో సరైన వసతులు లేవని, మత్తు పదార్థాల వాడకం పెరుగుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కొయ్యల అంజి, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సంతోషి జువెలర్స్ దొంగతనం కేసులో మరొకరి అరెస్ట్

**25 తులాల బంగారం, 4 లక్షల 84 వేల నగదు స్వాధీనం: ఎస్పీ నరసింహ**



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించిన బంగారం షాప్ దొంగతనం కేసులు సూర్యాపేట పోలీసులు పురోగతి సాధిస్తున్నారు. కేసులో మరొక నిందితున్ని అరెస్ట్ చేసి 25 తులాల బంగారు ఆభరణాలు, సుమారు 5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేట పట్టణంలో సాయి సంతోషి జువెలర్స్ నందు జరిగిన దొంగతనం కేసును సూర్యాపేట జిల్లా పోలీసు అతి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇప్పటివరకు నలుగురు దొంగలను అరెస్ట్ చేయడం జరిగినదని తెలిపారు. మొదట అరెస్ట్ చేసిన A7 నిందితురాలు యశోద నుండి 14 తులాల బంగారం, 11 వ టేదీన వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన A4 నిందితుడు మాలిక్ మొల్ల నుండి సుమారు 55 లక్షల విలువైన 554 (అరకిలో) గ్రాముల బంగారం రూ.87 వేల నగదు, ఖమ్మంలో అరెస్ట్ చేసిన అమర్ బట్ నుండి రూ.5 వేల నగదు, ఇప్పుడు 26 వ తేదిన వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన నిందితుడు A5 జషిముద్దిన్ నుండి 25 లక్షల విలువైన 25 తులాల బంగారం రూ.4.85 లక్షల నగదు రికవరీ చేశాము. ఈ కేసును అతి ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేశాము, సాంకేతిక ఆధారాలు, వనరులను సద్వినియోగం చేసుకుని ఢిల్లీ, గోవా, జార్ఖండ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో, నేపాల్ సరిహద్దుల్లో ప్రత్యేక బలగాలు నిఘా ఉంచి ఇప్పటి వరకు ఈకేసులో ముందుకు వెళ్ళాము. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పట్టణ CI వెంకటయ్య, CCS ఇన్స్పెక్టర్ శివ కుమార్ ల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలు మనకు సహకారం లేని, తెలియని ప్రాంతంలో కష్టపడి పని చేశారు. ఇదే దర్యాప్తు కొనసాగిస్తూ ఈ కేసులో మిగిలిన వారిని కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్పి తెలిపారు.



## విశేష పూజలందుకుంటున్న గణనాధులు

**దశ , తార్నాక:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాకలోని పలు ప్రాంతాల్లో కొలువైన గణనాధులు భక్తుల నుంచి విశేష పూజలందుకుంటున్నారు. తార్నాక చింతల్ బస్తీలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద శుక్రవారం జరిగిన ప్రత్యేక పూజలో దక్షిణ మధ్య రైల్వే సంఘ్ నాయకులు తుంగ లక్ష్మణ్ కుటుంభ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను స్వీకరించిన అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికి విజయాలే కలుగాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ బృందం ఈ సందర్భంగా లక్ష్మణ్ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. | చింతల్ బస్తీ వాసులు పాల్గొన్నారు.



గణపతి పూజలో భాగంగా శుక్రవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు లో పాల్గొన్న తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి కడియం రామచంద్రయ్య, దండ శ్రీనివాస్ రెడ్డి , విజయ కుమారి, తదితరులు -(దశ, తుంగతుర్తి).

## ఏసీబీకి చిక్కిన చల్లూరు పంచాయతీ కార్యదర్శి



**దశ, హుజూరాబాద్:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం, చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచంతీసుకుంటూఏసీబీకిరెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇంటి నెంబర్ కోసం ఒక వ్యక్తిని రూ. 20,000 లంచం అడిగినట్లు ఆరోపణలు రావడంతో, బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.డీఎస్పీ విజయకుమార్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, నాగరాజు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఆయన అరెస్ట్ విషయం తెలియగానే గ్రామస్తులు టపాసులు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 1064 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీఎస్పీ విజయకుమార్ తెలిపారు. నాగరాజు గతంలో మంజూరు చేసిన పర్మిషన్లపైనా విచారణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వం కళ్లు తెరిచేలా మహాధర్నా: సుల్తాన్ యాదగిరి

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఎందరో అమరవీరుల ప్రాణత్యాగం, ఉద్యమకారుల పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను పట్టించుకునే నాథుడు కరువయ్యాడని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కోతి మాధవి నివాసంలో సెప్టెంబర్ 12న నిర్వహించే ఉద్యమకారుల ఇందిరా పార్క్ మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమకారుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్



ఉద్యమకారుడే ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తాడనీ అనుకుంటే గత పదేండ్ల కాలంలో ఉద్యమకారులను ఆదుకున్నదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో టియుజేఏసీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కోతి మాధవి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి డోలక్ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు గుండాల సందీప్, లింగంపల్లి మురళి, కల్వకుర్తి అధ్యక్షురాలు ఏకశెట్టి పావని, జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రవి, నాయకులు అమృనాయక్, మోత్కూరి మల్లేష్, బాబన్న, లింగిడి నగేష్, హజారి గణేష్, భైరబోయిన వెంకటేశ్వర్లు రెహమాన్ అలీ, చాంద్ పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రంగా రెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం , సుభాష్ పూర్ గ్రామం లో మట్టి గణపతి ఏర్పాటు చేసిన బజరంగ్ దళ్ యూత్ సభ్యులు .

## ప్రజా ప్రయోజనాల కోసమే సంక్షేమ పథకాలు: కొప్పుల వేణారెడ్డి

**దశ సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేటలో గత కాంగ్రెస్ ప్రభుత్వం 6వేల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తే పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో వారు ఇచ్చింది 139 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మాత్రమేనని ప్రజా ప్రయోజనార్థం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పథకాలు రాని వారు దరఖాస్తు చేసుకుంటె సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రతి ఒక్కరికి అందించేందుకు సిద్ధంగా ఉన్నారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలతో పాటు నూతన రేషన్కార్డులను అందజేసి మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ 2004 నుంచి 2014వరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్యలతో పాటు స్వర్గీయ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణలు సూర్యాపేటలో ఇందిరమ్మ పేజ్ 1, 2, 3 ద్వారా మూడు కాలనీలలో 6 వేల ఇందు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఆ తరువాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది మాత్రం 192 మాత్రమే అందులో కొన్ని పూర్తి కాక పోవడంతో మేమే కలెక్టర్కు చెప్పి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని చెప్పి కోరామన్నారు.





## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**దశ,తుంగతుర్తి:** కమ్మనైన అమ్మ భాష తెలుగు భాష అని అట్టి భాష ను కనుమరుగు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి తెలుగోడిపై ఉందని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా భారతి పాఠశాలలో తెలుగు భాషకు విశేష కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు సురేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట గోపాల్ లింగమూర్తి. రామచంద్రు ఈరోజీ అంబటి రమేష్. సరిత. అనిత. సునీత. రాధా. మున్ని స్వప్న తోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.